తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
27 జనవరి 2025
పేజీలు : 08



# ఇదేం 'చెత్త' తీరు



- పారిశుధ్య కార్మికుల కష్టాన్ని వృథా చేస్తున్నారు
- తీరు మారకుంటే చర్యలు తప్పవు
- జిహెచ్ఎంసి వాహనాలను హెచ్చరించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్ (జనంసాక్షి) :

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తార్నాక క్యాంప్ కార్యాలయానికి వెళ్తుండగా, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పై జిహెచ్ఎంసి చెత్త సేకరణ వాహనం నుండి చెత్త రోడ్డుపై పడుతుండడం, దుర్వాసన రావడాన్ని గమనించారు. వెంటనే వాహనాన్ని ఆపి డ్రైవర్‌ను తీవ్రంగా మందలించారు. ఒక పక్క పరిసరాలను శుభ్రం చేస్తుంటే మరోపక్క నిర్లక్షంగా చెత్తను తీసుకెళ్లడం ఏమిటని నిలదీశారు. చెత్తను తరలించే విధానం ఇదేనా అంటూ ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి నిర్లక్ష్యం వల్ల నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ కార్మికుల కష్టాన్ని వృథా చేస్తున్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- గ్రేటర్‌లో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే దిశగా కృషి చేస్తాం
- పారదర్శకంగా అర్హులైన లబ్దిదారుల ఎంపిక : కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్ సిటీ, జనవరి 26(జనంసాక్షి):

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ ఇలంబర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

6



# ఇది కుటుంబ పాలన కాదు.. ప్రజా పాలన



- నిజమైన పేదవారికే సంక్షేమ పథకాలు..
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..
- బిఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు లేక యువత గొంతుకు ఉరితళ్ళు పెనుకున్నారు
- ఎన్నికల వరకే రాజకీయాలు
- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

మిగతా 6లో..

## దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కృషి వెలకట్టలేనిది

- శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి
- సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ : సీపీ సుధీర్ బాబు

మిగతా 6లో..

# అపోహలు వద్దు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తాం

- నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- మున్సిపల్ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధుల మంజూరు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- 20 ఏండ్ల కళ నెరవేర్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు
- తట్టిఅన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు

మిగతా 6లో..



# అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి

### చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ

**శంకర్‌పల్లి జనవరి 26 (జనంసాక్షి) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం ఎర్వగూడ గ్రామంలో ఆదివారం రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులకు సంబంధించిన లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలోని లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గత పదిహేళ్లుగా గత ప్రభుత్వంలో ఒకరికి కూడా రేషన్ కార్డులు రాలేవని వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్నవారు, స్థలం లేని వారు రెండు విభాగాలుగా విభజించి మొదటి విడతలో స్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వం మరో విడతలో అందుబాటులో ఉన్న స్థలాలు గాని ఇళ్ల స్థలాలను కొనుగోలు చేసిన పేదలకు పంపిణీ చేయడంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసనిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సాగుకు యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించి, సాగుకు పనికి వచ్చే భూములకు మాత్రమే రైతు భరోసాన్నిధులు ఈ రోజు నుంచి ఖాతాలలో జమ అవుతాయని



పేర్కొన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీలో పనిచేస్తున్న వారిని గుర్తించి సంవత్సరానికి 12000 అందిస్తుందని పేర్కొన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలలో ఇంకా పేరు చదవని వారు ఇంకెవరైనా ఉంటే కూడా దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్ బాబు, తహ సిల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, వ్యవసాయ అధికారి చెంటి చైతన్య, పశువైద్యాధికారి మానస, శంకర్పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్వేత,మాజీ జెడ్పిటిసి గోవిందమ్మ,, శంకర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, ఉప తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి,ఆర్ఐలు తేజ, సుప్రియ, మండల పంచాయతీ అధికారి గిరిరాజ్, ఏపీవో నాగభూషణం, ఏపి ఏం భీమయ్య, ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసు

### ఉపాధ్యక్షులు పరిగి రాములు

**చౌడాపూర్, జనవరి 26( జనం సాక్షి):** చౌడపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్య క్షులుగా దాసు, ఉపాధ్యక్షులు పరిగి రాములు, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, సంయుక్త కార్యదర్శి జంగయ్య,ప్రభు, కార్యదర్శి రామకృష్ణ, చందు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పరిగి అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య, మాట్లాడు తూ ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు చెన్నయ్య, శ్రీను, వెంకటేష్, గ్రామ కమిటీ సలహాదారులు. శ్రీను, ఆంజనేయులు, నర్సింలు, శ్రీకాంత్, కృష్ణయ్య, ఉపాధ్యక్షులు భరత్ కుమార్, నర్సింలు, రమేష్, కుమార్, ఆనంద్, చందు, ప్రేమ్ కుమార్, రమేష్, కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పేదల కోసమే సంక్షేమ పథకాలు



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 19 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,80 ఇందిరమ్మ ఇండ్లు, 114 రేషన్ కార్డు లు,434 రైతు భరోసా క్రింద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, అతిధులుగా మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, ఎంపిడిఓ మమత బాయి, ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, వ్యవసాయ ఏ ఓ రమేష్ జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ,శామీర్ పేట్ మండల అధ్యక్షులు వై. ఎస్ గౌడ్, తుంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొని పంపిణి చేశారు. ఈ సందర్బంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ మాటాడుతూ. మా గ్రామా నికి సంక్షేమ పథకాలు అందించిన తోటకూర వజ్రేష్ యాదవ్ కి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులుకు మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాయకులు పాలాభిషేకం చేశారు.

# ప్రజా పాలనలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు

### ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్, జనవరి 26 (జనం సాక్షి) :** మండల పరిధిలోని కాశీం పూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తామని, దశలవారీగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, రైతుల కోసం రైతు భరోసా పథకాన్ని ప్రవేశ పెట్టామని,వ్యవసాయ కూలీలు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు లు అర్హులైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్



లక్ష్మణరావు, తహశీల్దార్ వై.వెంకటేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శంకరప్ప,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు మంగమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయునికి నిత్యావసర వస్తువులు పంపిణీ

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్.



**తాండూరు జనవరి 26(జనంసాక్షి) :** ఆనారోగ్యంతో బాధపడుతున్న ప్రైవేట్ ఉపాధ్యాయుధు అమర్ నాయక్ కు లయన్స్ క్లబ్ అద్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్ నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. రొంపల్లి కిష్టయ్య జ్ఞాపకార్థం రొంపల్లి సంతోష్ కుమార్ ఆదివారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు రాజీవ్ కాలనీ కీ చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు ఆనారోగ్యంతో బాధపడుతున్నందున ఇంటిఅవసరాలకోసం 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు లయన్స్ క్లబ్ మరియు ఐవిఎఫ్ ద్వార అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అద్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ అధైర్య పడకండి అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు. ఇకముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా మానవతా దృక్పథంతో మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నగౌడ్ ,జిలాని , లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

### హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ యువజన నాయకుడు ఉప్పరి విజయ్



**బోడుప్పల్, జనంసాక్షి :** మందకృష్ణ మాదిగ తమ జాతి హక్కుల కోసం 30 సంవత్సరాలుగా అనేక పోరాటా లు నిర్వహించారని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఉప్పరి విజయ్ అన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడు తూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఏబీసీడీ వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న దళిత జాతి సూర్యుడన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ఎక్కడ కూడా రాజీలేకుండా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహానాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. వారి త్యాగాన్ని, పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం చాల సంతోషంగా ఉన్నదని ఉప్పరి విజయ్ అన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**షాబాద్ జనవరి 26 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మలీ రవీందర్,వెంకట్ యాదవ్,మాజీ వార్డ్ సభ్యులు గంధం గౌరీశ్వర్ ముదిరాజ్, తమ్మలి గౌతమ్ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి మహనీయుల చిత్రపటాలకు పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 సంవత్సరం జనవరి 26 తేదీ నుండి భారత రాజ్యాంగం దేశ వ్యాప్తంగా అమలు లోకి వచ్చిందని ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని తెలిపారు. రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను, కాపాడుకుంటూ,ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు మదన్ గుప్త,శివ,అభిషేక్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమాజ క్షేమం కోసం 'రన్ ఫర్ రోడ్ సేఫ్టీ' కార్యక్రమం

**ఖైరతాబాద్, (జనం సాక్షి) :** సమాజ సంక్షేమంతో పాటు పౌరస్పృహ పట్ల నిబద్ధతతో 'రన్ ఫర్ రోడ్ సేఫ్టీ' అనే కార్యక్రమాన్ని గౌడియం స్కూల్ 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ కీర్తిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రన్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించినట్లు తెలిపారు. సురక్షితమైన, బాధ్యతాయుతమైన సమాజం కావాలంటే రహదారి భద్రత చాలా ముఖ్యమని, ప్రజల్లో అవగాహన, ఫిట్‌నెస్, సామాజిక బాధ్యత అనే సంస్కృతిని పెంపొందించడంలో గౌడియం పాఠశాల నిరంతర కృషిని ఎస్పీ ప్రశంసించినట్లు తెలిపారు. 2కే, 5కే, 10కే రన్ విభాగాల్లో విద్యార్థు లు, తల్లిదండ్రులు, సిబ్బంది సహా సుమారు 1000 మంది ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు.













**హైదరాబాద్ సిటీ :** హెచ్ఎండీఏ ప్రధాన కార్యాలయం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మెట్రో పాలిటన్ కమిషనర్ శ్రీవత్స కోట, సెక్రటరీ పి చంద్రయ్య, రవీందర్ చీఫ్ ఇంజనీర్, పరంజ్యోతి, ఎండీ (హెచ్‌జి సిఎల్), ప్లానింగ్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ విద్యాధర్,ఎం రాజేంద్రప్రసాద్ నాయక్, వెంకట మాధవరావు ఎస్టేట్స్ ఆఫీసర్, కె చంద్రారెడ్డి, ఓఎస్‌డి బిపిపి, ఎస్ జానకిరెడ్డి, డిఎస్‌పి (ఎన్‌ఫోర్స్ మెంట్), ఇతర హెచ్ఓడిలు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుల్లో రాణించాలి

**శంకర్‌పల్లి :** విద్యార్థులు చదువుతోపాటు కళాత్మక రంగాలలో తమలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేయడానికి కృషి చేయాలని గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి భయానంద్, గ్రామ కార్యదర్శి సుదర్శన్, ప్రధానోపాధ్యాయురాలు సాయిబాబా,నాయకులు తొండగొట్టయ్య, టీ.జీరవి, మాజీ వార్డ్ మెంబర్ సురేందర్,రామచందర్, బురిగల సామయ్య, జైపాల్, చీర సాయికుమార్ రాఘవేందర్ చాకలి రమేష్, బొమ్మ నవీన్, వివేకానంద యూత్ ప్రెసిడెంట్ చీమల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**వికారాబాద్ జిల్లా బృందం :**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. గణతంత్ర దినోత్సవం దేశప్రజలందరికీ ముఖ్యమైన రోజుగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై.వెంకటేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,ఏపీఎం పద్మారావు,పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజు,రోహిత్ మహారాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామ మండల కేంద్రంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో పంచాయతీ కార్యాలయాల్లో అదేవిధంగా యువజన సంఘాల సభ్యులు ఈ జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీడీవో సుమతి, ఎమ్మార్వో రాజేశ్వర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆయా కార్యాలయాల్లో జెండా ఎగరేవేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద దార లింగయ్య, బిజెపి కార్యాలయం వద్ద దేపల్లె అశోక్ గౌడ్, శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ వేడుకల్లో నందిగామ మాజీ సర్పంచ్‌లు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, వంకాయల రామన్న, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, డైరెక్టర్ సి నర్సింలు, నాయకులు ఏకుల వెంకటయ్య, సదర్ శ్రీను యాదవ్, పెంటయ్య గౌడ్, ప్రభయ్య,అబ్దుల్ గని, శ్రీకాంత్ గౌడ్, బి జంగయ్య గౌడ్, సి కృష్ణ గౌడ్, ఏకుల అంజయ్య, పూర్ణం శ్రీకాంత్, పిట్టల రాములు, ఎర్రగారి రమేష్, బొమ్మ గళ్ళ నర్సింహులు, శివగళ్ళ సుమన్, తడకల జంగయ్య, జాంగారి రాములు ఉన్నారు.

చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల యువజన సంఘంల అధ్యక్షులు పరిగి అశోక్, చౌడపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు, ఉపాధ్యక్షులు భరత్ కుమార్, దాసు, ప్రభువు, శీను,రామకృష్ణ, నర్సింలు, రాములు, ప్రభు, శ్రీకాంత్, జంగయ్య, ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామచందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, బిజెపి పార్టీ అధ్యక్షులు శీను, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య, యువ నాయకులు రాము, గోపాల్, వినయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదయ్య, కృష్ణయ్య, శ్రీను, రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కుమార్, విజయ్, సలహాదారులు. చెన్నయ్య, ఆంజనేయులు, నర్సింలు, రమేష్, వెంకటేష్, కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

చౌడపూర్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర వేడుకలను ఎంఈఓ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రభువులు, డీపీటీ తాసిల్దార్ వెంకటాచారి, గిద్దవరి రవి, కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు అశోక్, ఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘంల అధ్యక్షులు అశోక్, బిజెపి పార్టీ అధ్యక్షులు శీను, వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు వెంకటేష్, సీఆర్పీలు. రఘు, విజయ్ కుమార్, అంగన్వాడి, టీచర్లులు, మహిళా సంఘాలు, వివిధ యువజన సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

బొంరాస్ పేట మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

బొంరాస్‌పేట మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్ గౌడ్, అబ్దుల్ రావుఫ్, మండల విద్యాధికారి హరిలాల్, ఆయా కార్యాల యాల్లో, పాఠశాలల్లో ప్రధాపాధ్యాయులు, గ్రామ పంచా యతీలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండ ల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ అధ్యక్షులు జయ కృష్ణ, ఏర్పుమళ్ళ గ్రామంలో ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈ కిరణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి ఉన్నారు.

### హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో...

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తిగా, అనుగుణంగా ప్రజాస్వామ్య రక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టరులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సాయినగర్, బ్యాంక్ కాలనీ, యాదాద్రినగర్, శాంతి నగర్, మారుతి నగర్, విఘ్నేశ్వర కాలనీ, మైత్రి లహరి, వడ్డేపల్లి ప్రతాప్ రెడ్డి కాలనీ, నిత్య కాలనీ, బృందావన్ కాలనీ, చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ వంటి వివిధ కాలనీల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజేందర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.



హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిర జండా ఆవిష్కరణ చేశారు. ఈ వేడుకలకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్‌నగర్ గ్రామ పెద్దలు బోడ బిక్షపతిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.





ఆదివారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ పౌరుడు భారత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు.





హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ వార్డ్ కార్యాలయం, గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# ఘనంగా గణతంత్రం

**రంగారెడ్డి జిల్లా బృంధం :**
ఆదివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమర యోధులు ఎమ్. రాంరెడ్డిని కలెక్టర్ సత్కారం చేశారు. గ్రామీణా భివృద్ధి, విద్యాశాఖ, రవాణా, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగినది.

చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆయా కార్యాలయాల్లో ఆర్డీవో చంద్రకళ, ఏసీపీ కిషన్, చేవెళ్ల మున్సిపల్ కోర్టు, క్రిష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, పీఏసీఎస్ డైరెక్టర్లు పాటి దామోదర్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంపై ఎంపీడీవో హిమ బిందు, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పెంటయ్య, వైస్ చైర్మన్ బి రాములు, వ్యవసాయ సంచాలకు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఎస్టీవో, సీడీపీవో, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పశుసంవర్ధశాఖ, పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాలల ఆవరణలో ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ముడిమల గ్రామంలో సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

బ్రహ్మణ సంక్షేమ పరిషత్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గౌరవరాజుల వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, నార్ని శ్రీనివాసరావు తదితరులతో కలిసి కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే అధికారికంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ గచ్చిబౌలి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, మాదాపూర్, హైదర్నగర్ వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మియాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ పరిధిలో మంజుల రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ పరిధిలో హమీద్ పటేల్, మాదాపూర్ డివిజన్ పరిధిలో వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలో పూజిత జగదీశ్వర్ గౌడ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ బాస్ అవినాష్ మహంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జోయల్ డేవిస్, క్రైమ్స్ విభాగం డిసిపి కొత్తపల్లి నరసింహ, బాలానగర్ జోన్ డిసిపి శ్రీనివాసరావు, మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్, ఉమెన్ అండ్ చైల్డ్ విభాగం డిసిపి సృజన కర్ణం, ఈఓడబ్ల్యూ విభాగం డిసిపి కె. ప్రసాద్, సైబర్ క్రైమ్ డిసిపి శ్రీబాల, స్పెషల్ బ్రాంచ్ విభాగం డిసిపి సాయి శ్రీ, రోడ్ సేఫ్టీ విభాగం డిసిపి ఎల్సి నాయక్, మేడ్చల్ ఎస్ఓటి విభాగం డిసిపి శ్రీనివాస్, మాదాపూర్ ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్, సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్ డిసిపి సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి కె గుణశేఖర్, ఏడిసిపి లు, ఏసిపి లు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.











ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో జాతీయ జెండాను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు ఆవిష్కరించారు. ఎన్‌సిసి విద్యార్థులు ప్రత్యేకంగా పరేడ్‌ను నిర్వహించారు.













హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయం కాలనీ గార్డెన్ పార్కులో కాలనీ అధ్యక్షుడు నరసింహ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## అటారి-వాఘా సరిహద్దులో గణతంత్ర దినోత్సవం

**బీఎస్ఎఫ్ జవాన్లతో పిల్లల అభిమాన నిక్టూన్స్ మోటు, పాట్లు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గణతంత్ర దినోత్సవం అనేది మన దేశాన్ని చాలా ప్రత్యేకంగా చేసే భారత రాజ్యాంగంలోని సమానత్వం, స్వేచ్ఛ విలువలను వేడుక చేసుకునే సమయం. ఈ సంవత్సరం నిక్ ఇండియా అటారి-వాఘా సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్)తో కలిసి ఈ దినోత్సవాన్ని వేడుక చేసుకుంది. పిల్లలను అర్థవంతమైన మార్గాల్లో నిమగ్నం చేసే తన సంప్రదాయానికి అనుగుణంగా నిక్ ఇండియా, పిల్లలు మరియు వారికి ఇష్టమైన నిక్టూన్లైన మోటు, పాట్లూ లను మన ధైర్యవంతులైన జవాన్లతో కలిసి గర్వం, ఆనందంతో నిండిన రోజును అనుభవించడానికి తీసుకువచ్చింది. హాస్యం, ఉల్లాసభరితమైన చతురతకు పేరుగాంచిన, అంతా ఎంతగానో అభిమానించే మోటు, పాట్లు జనంతో కలిసి ఉత్సాహంగా నినాదాలు చేయడంతో ఈ రోజు ప్రారంభమైంది. వీచే గాలి అంతటా ఆనందోత్సాహం నిండి పో యింది. అది అందరినీ శక్తితో నింపింది. వేడుక తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. వెనుక నుంచి సరిహద్దు కనిపిస్తుంటే, త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుండగా రౌండ్ టేబుల్ ఇండియా ఎఫ్టిఇ స్కూల్ పిల్లలతో పాటుగా మోతు, పాట్లు బిఎస్ఎఫ్ జవాన్లతో కలిసి గర్వంగా నిలబడ్డారు - గణతంత్ర దినోత్సవ స్ఫూర్తికి నిజమైన చిహ్నం ఐక్యత, దేశానికి సేవ చేసే వారి పట్ల గౌరవం. రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 18 చైర్మన్ అంతర్‌ప్రీత్ సింగ్ సహాని, అమృత్ సర్ రౌండ్ టేబుల్ ఛైర్మన్ టీఆర్ నితిన్ మెహ్రా మాట్లాడుతూ, "ఎఫ్ టిఈ స్కూల్ ఆఫ్ రౌండ్ టేబుల్ ఇండియా నుండి మా పిల్లలు నిక్ ఇండియా, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్)తో కలిసి అటారి-వాఘా సరిహద్దులో గణతంత్ర దినోత్సవాన్ని వేడుక చేసుకోవడం ఒక అద్భుతమైన అనుభవం" అని అన్నారు. "ముఖ్యంగా వారికి ఇష్టమైన మోటు, పాట్లూతో వేడుకను దగ్గరగా చూడటం అనేది గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతకు వారు నిజంగా అనుసంధానం అయినట్లు, గర్వంగా మరియు ఉత్సాహంగా ఉన్నట్లు భావించేలా చేసింది" అని అన్నారు.



## జెండా ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోత శోభన్ రెడ్డి. వారితో పాటు స్థానిక కాలనీ వాసులు, జిహెచ్ఎంసి స్వచ్ఛత సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనాథలు, నిరాశ్రయులకు 269వ అన్నదానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆకలితో అలమటిస్తూ అనాథలు, నిరాశ్రయులు ఎందరో రాష్ట్ర రాజధాని మహానగరం భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను స్కై ఫౌండేషన్ గురించి వారికి ఆహారం అందిస్తోంది. నిర్విరామంగా కొనసాగిస్తున్న ఈ కార్యక్రమం ఆదివారంతో 269కి చేరుకుంది. అనాథలను, నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం ఇవ్వాలని, ఆహారం, వైద్యం, బట్టలు అందించింది వారి జీవితం వాళ్లు బ్రతికేలా ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి చిన్నతరహా కుటీరపరిశ్రమలు నెలకొల్పి, స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని.



సేవాసభ్యులు భార్గవి, అఖిల్, హరీష్, ఇర్ఫాన్ , సాయిరాం, ఆశిష్ వర్దన్, క్రాంతి కుమార్, వంశీ, శు భం తదితరులు పాల్గొన్నారు.







## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో... జాతీయ గీతాన్ని ఆలపించిన సంచార జాతులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న సంచారజాతుల వారితో స్కై ఫౌండేషన్ జాతీయ గీతాన్ని ఆలపించి సంచారజాతుల కుటుంబాల చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించింది. ఈ సందర్భంగా వారికి ఆహారం అందించామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. దేశంలో రాజ్యాంగం అమలు అయ్యి 76 సంవత్సరాలు పూర్తి అయ్యాక కూడా సంచార జాతులు కనీస సామజిక జీవన హక్కును, చిన్నారులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సంచారజాతుల వారు ఎక్కడ జీవిస్తే అక్కడ చదువును పొందే అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని. సేవాసభ్యులు భార్గవి, అఖిల్, హరీష్, ఇర్ఫాన్ , సాయిరాం, ఆశిష్ వర్దన్, క్రాంతి కుమార్, వంశీ, శు భం తదితరులు పాల్గొన్నారు.





## నలందలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆర్మూర్, జనవరి 26 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లిలో నలంద హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా ప్రిన్సిపాల్ సాగర్ జ్యోతి ప్రజ్వలన చేయగా, కరస్పాండెంట్ ప్రసాద్ జెండా వందనం గావించారు. ప్రీస్కూల్ ఓలంపియాడ్ స్కూల్,హై స్కూల్ విద్యార్థుల యొక్క మార్చ్ ఫాస్ట్ వందనం నిర్వహించారు.గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యతను,సమాజంలో జరిగే సమస్యలను సాగర్ తెలిపారు. ప్రసాద్ విద్యార్థులు ఏలా ఉండాలి, తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను ఏ విధంగా ఎంకరేజ్ చేయాలి, ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎలా ఉండి వారి అభ్యునతికి తోడుపాలని తెలియజేశారు.విద్యార్థులు వారి ఉపన్యాసాలు, ఆటపాటలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ,విద్యార్థులను అలరించారు. జనవరిలో నిర్వహించిన ఎఫ్ 3 పరీక్షలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్,మెడల్స్ తో సత్కరించారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన అటల పోటిలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఘనంగా వైట్ నోయిస్ పదో వార్షికోత్సవం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విజయం సాధించగల నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యమని వైట్ నోయిస్ అకాడమీ సీఈవో వినాయక్ తెలిపారు. సంస్థ పదో వార్షికోత్సవాన్ని నానక్ రామ్ గూడలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు సమగ్ర దృక్పథాన్ని అందించే ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. గత దశాబ్దంలో ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను సృజనాత్మకత, సాంకేతికత, ఆచరణాత్మక అనుభవాలతో భవిష్యత్తు కోసం సిద్ధం చేశామన్నారు. సంప్రదాయ విద్య, భవిష్యత్తు నైపుణ్యాల మధ్య ఖాళీని భర్తీ చేసేందుకు ఈ అకాడమీని స్థాపించామని చెప్పారు. భారత్‌లో మొదటిసారి టీన్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ప్రారంభించామన్నారు. ఐటీ వాతావరణంలో నిమగ్నం చేస్తూ.. కార్యాలయ వర్క్‌స్టేషన్లు, కార్పొరేట్ వర్క్లు, ప్రాజెక్ట్ అనుభవాలను అందిస్తున్నామని చెప్పారు.

# అపోహలు వద్దు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా అన్ని వార్డులలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు తట్టి అన్నారం, పలు వార్డులలో పలు రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని మున్సిపాలిటీ, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏడాదిలోనే వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గడిచిన పదేళ్లలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే చిత్త శుద్ధితో నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డులో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతోందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. నిజమైన అర్హులకు ఇవ్వాలనే సంకల్పంతో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మున్సిపాలిటీకి రూ.50




కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...16 వ వార్డులో అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. సుమారుగా వార్డులో రూ.3 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల 20 ఏండ్ల కళ నెరవేర్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్ లెటును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఐదేళ్లు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు, వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చెర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామా సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ భాస్కరచారి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇది కుటుంబ పాలన కాదు.. ప్రజా పాలన

**షాద్ నగర్ (జనంసాక్షి) :** నిజమైన నిరుపేద ప్రజలకే సంక్షేమ పథకాలు వర్తించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో ప్రజా పాలనలో ప్రభుత్వ నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులు శివసేన రెడ్డి కుసుమ కుమార్ హాజరై లబ్ధిదారులకు రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులకు ఎన్నికైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు ఎన్ని అవంతరాలు ఎదురైనా కూడా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు ప్రభుత్వం వచ్చిన మొదటి రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే కుటుంబ పాలన కాదని ప్రజాపాలన అని కుటుంబ పాలన మామ అల్లుడు బిడ్డ కుమారుడు చేశారని ఇది కుటుంబ పాలన కాదన్నారు ప్రజల్లో నుండి వచ్చిన నాయకులే కాంగ్రెస్ పార్టీలో ఉంటారన్నారు ప్రజలకు ఇబ్బంది లేకుండా రూపాయి ఖర్చులేకుండా రేషన్ కార్డులు ప్రభుత్వ ఫలాలు ఇస్తున్నామన్నారు కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులపాలు చేసి ఇప్పుడు ఫామ్ హౌస్ కె పరిమితం అయ్యాడాన్నారు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుంటే అల్లుడు కుమారుడీకి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు చూసి కడుపు మంటగా ఉందన్నారు ప్రభుత్వం వచ్చిన 9 నెలలలోనే 5600 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష ఇరవై వేల కోట్లు గోదావరిలో పోసి కమిషన్లు దండుకున్న ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు రాష్ట్రంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు బిజెపి నాయకులు కొత్త బిచ్చగాళ్ల అవతారం ఎత్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు సంక్షేమ పథకాలకు ఇందిరమ్మ పేర్లు పెడితే నిధులు ఇవ్వమని బ్లాక్మెయిల్ చేస్తున్నారన్నారు ఇది సరైన పద్ధతి కాదన్నారు పదేళ్లలో బిఆర్ఎస్ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక యువత ఉరితాళ్ళు గొంతుకు వేసుకున్నారన్నారనీ కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ముందుకెళుతుందన్నారు ప్రతి పేదవాడు మూడు పూటల భోజనం తినేలా తమ కష్టపడుతున్నామన్నారు ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం ఒక మెట్టు కిందికి దిగడానికి సిద్ధంగా ఉన్నామన్నారు కానీ ప్రతిపక్ష పార్టీ నాయకులు రాద్ధాంతం చేయడం మానుకోవాలన్నారు తమ ముఖ్యమంత్రి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు దేశం కోసం తూటాలకు బలైన వ్యక్తి ఇందిరాగాంధీ అలాంటి వారిపై అనవసరమైన కామెంట్స్ చేయడం బిజెపి నేతలు మానుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్ డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు..

# రెపరెపలాడిన.. మువ్వన్నెల జెండా

అంతకుముందు మేయర్, కమీషనర్‌లు పోలీస్ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దార్శనికత్వంలో రూపొందించుకున్న భారత రాజ్యాం గం 1950జనవరి 26న అమల్లోకి వచ్చిన రోజును భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రజల సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, భారతదేశానికి అతి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, వారి బృందాన్ని ఈ సందర్భంగా స్మరించుకొని నివాళులర్పించారు. జిహెచ్ఎంసిలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే దిశగా కృషి చేస్తామని కమీషనర్ ఇలంబర్తి అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో వార్డుల వారీగా గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పాదర్శకంగా అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, మొదటి రాష్ట్ర బడ్జెట్ లోబల్దియాకు రూ. 3065 కోట్లను కేటాయించి అండగా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వం వినూత్న పథకాల రూపకల్పనతో నగర వాసుల ఇబ్బందులను తొలగించేందుకు మెరుగైన ప్రజా రవాణావ్యవస్థ, మౌలిక సదుపాయా ల కల్పనకు కృషి చేయడం ద్వారా హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి



చెందిననగరాలకు దీటుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, నళిని పద్మావతి, పంకజ, గీత రాధిక, సుభద్రదేవి, సత్యనారాయణ, రఘు ప్రసాద్, యాదగిరి రావు, సిఈ లు భాస్కర్ రెడ్డి, కోటేశ్వర రావు, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, ఖైరాతబాద్ ఎస్ ఈ రత్నాకర్, ఇవీ డిఎంఏసీపీ సుదర్శన్, జాయింట్ కమిషనర్ కులకర్ణి, అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ ముత్యం రాజు, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, ఓఎస్డి లు వేణు గోపాల్, రాజ శేఖర్,ఏఎంసీ రమణ, జీవన్ శారద వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య



**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** హయత్ నగర్ లోని బాలికల ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ హాస్టల్ నందు నాగర్ కర్నూల్ జిల్లా అంబగిరికి చెందిన ఉడతనూరి సౌమ్య (17), తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల, కుంట్లూరులో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బై.పి.సి. గ్రూప్ చదువుతోంది.శనివారం సాయంత్రం 6:30 నుంచి 7 గంటల మధ్య, హాస్టల్ విద్యార్థులు భోజనానికి వెళ్లగా, సౌమ్య తరగతి గదికి వెళ్లి ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.హాస్టల్ లోని సిబ్బంది వెంటనే ఆమెను వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆసుపత్రి వైద్యులు ఆమె అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.ఈ సంఘటన విద్యార్థి సమాజంలో తీవ్ర విషాదాన్ని నింపింది.






# దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కృషి వెలకట్టలేనిది

**మల్కాజిగిరి,జనవరి26(జనంసాక్షి) :** దేశరక్షణలో సైన్యం ఎంత గొప్ప పాత్ర పోషిస్తోందో దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కూడా అంతే గొప్పగా కృషి చేస్తోందని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాచకొండ కమిషనర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు.తమ విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని, తప్పులను పునరావృతం చేయకూడదని పేర్కొన్నారు. నూతనంగా జాయిన్ అయిన అధికారులు, కానిస్టేబుళు సీనియర్ అధికారుల అనుభవం నుండి మెళకువలు నేర్చుకోవాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పని చేయాలని సూచించారు. సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని, పోలీసులు అందరూ కలసికట్టుగా ఒక కుటుంబంలా పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాచకొండ పోలీసులు చేస్తున్న కృషిని అభినందించి, ప్రజలకు సేవ చేసేందుకు సిబ్బంది పునరంకితం కావాలని సూచించారు. ఏఆర్ విభాగపు సిబ్బంది సంక్షేమం కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల అమర త్యాగాలను స్మరించుకోవాలని సిబ్బందికి సీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ ఓటిడిసిపి మురళీధర్, డిసిపి శ్యాంసుందర్, అదనపు డీసీపీ ఏఆర్, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

















వికారాబాద్ జిల్లా బృంధం :
పట్టణంలోని వినాయక సూపర్ స్పెషలిస్ట్ ఆసుపత్రిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వినాయక సూపర్ స్పెషలిస్ట్ ఆసుపత్రి అధినేత మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యవిట్టల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ సుధాకర్, డాక్టర్ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

కుల్కచర్ల మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో ఎమ్మార్వో మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎస్సై అన్వేష్ రెడ్డి, భరత్ కుమార్, కర్రె నర్సింలు,ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముది రాజ్, సొసైటీ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ కనకం మొగులయ్య, ఏవో వీరస్వామి, ఏపీఎం శోభ,ఏపీవో చంద్రశేఖర్,ఎంఈఓ హబీబ్ అహ్మద్, ప్రభుత్వ డాక్టర్ వాజీవుద్దీన్, డాక్టర్ ఫాతిమా, ఏఈ హైమద్, విద్యా సంస్థలతో పాటు గ్రామ పంచాయతీల్లో పంచాయతి కార్యదర్సులు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌లు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొడంగల్ పట్టణ కేంద్రంలో ఇండస్ వ్యాలీ స్కూల్లో జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణం రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కుల్కచర్ల విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

కొడంగల్ ఏరియా పశువైద్యశాల కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ ఏడి.నోవా జాతీయ జెండా ఆవిష్కరించారు.

కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యారు ్థలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, క్యారమ్స్, రంగోలి మరియు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. సాకేత్, కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఎనలేనిదని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రాం,మల్లేశం, సతీష్ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం హస్నాబాద్ (హెచ్ క్యూ) కొడంగల్ సంఘం ఆవరణలో పిఎసిఎస్ అధ్యక్షులు కట్కం శివ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్,మాజీ జడ్పీటీసీ ఏనుగుల భాస్కర్, సంఘ కార్యవర్గ సభ్యులు కొల్లూరు నారాయణ,నర్స్య నాయక్,దత్తు రెడ్డి,చిదిరి వినోద్ కుమార్,ముదెల్లి రాఘవేందర్ రెడ్డి,గొల్ల ఎల్లమ్మ,బంటు పకీరప్ప,గతుప బుగ్గప్ప పాల్గొన్నారు.

కొడంగల్ పట్టణ కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ బి.విజయ కుమార్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ లు అనిత,శ్రీనివాస్ పాల్గొన్నారు.
76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకాను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ చేతుల మీదుగా కొడంగల్ తాహసిల్దార్ బి.విజయ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. రెవెన్యూ సిబ్బంది, బంధువులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇంటింటికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- **రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి**
- **తక్కలపల్లిలో వివిధ సంక్షేమ పథకాల ప్రొసిడింగ్‌లు అందజేత**



**యాచారం, జనవరి 26(జనం సాక్షి) :**
తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తక్కల్లపల్లిలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభ మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదండ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అర్హులకు సంక్షేమ పథకాల ప్రొసిడింగ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎవరికి నష్టం కలగకుండా అందరికీ 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ది పొందిన వారు అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా గ్రామాలలో వ్యవసాయ కూలీలు, రైతులు, నిరుపేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తాసిల్దార్ అయ్యప్ప, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, ఎంపీవో శ్రీలత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ సుభాష్, ఆర్ఐ లు, వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, అక్బర్ మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్ మాజీ సర్పంచ్ కంబాల్లపల్లి సంతోష, మాజీ ఎంపీటీసీ గడల మల్లేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మూడెడ్ల వెంకట్ రెడ్డి, పొలమోని రామకృష్ణ, కోరే జగదీష్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లిలో ఘనంగా ఘనతంత్ర వేడుకలు

**కూకట్ పల్లి జనవరి 26(జనంసాక్షి):** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో 76వ భారత గణతంత్ర దినోత్సవము సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని డివిజన్లో ఎగురవేసి, జెండా వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్ల మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని .దేశానికి స్వాతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 75 ఏళ్ళుపూర్తి చేసుకొని76 వ వసంతం లోకి అడుగు పెడుతున్నామని తెలియచేసి,కూకట్ పల్లి నియోజక వర్గ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంలో, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, జాతీయ ఐక్యత, సమగ్రత మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన గణతంత్ర దినోత్సవ వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం వాడ వాడ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. పేదలు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది రాజ్యాంగం మనకు కలిపించిన హక్కు ప్రతి ఒక్కరు రాజ్యాంగం రచించిన పెద్దలను గుర్తుచేసుకోవాలని కోరడం జరిగినది .కూకట్ పల్లి నియోజక వర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా నాశాయ శెక్తుల కృషి చేసి సమగ్రతాను కాపాడాలి కోరుకున్నారు.



## తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- **బిఆర్ఎస్ పార్టీ నాయకులు మతిస్థిమితం లేని మాటలు మానుకోవాలి.**
- **అధికార పార్టీ కౌన్సిలర్లు,నాయకులు.**



**తాండూరు జనవరి 26(జనంసాక్షి) :** తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని అధికార పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాజా రాజకీయ పరిస్థితులపై మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పై అధికార పార్టీ కౌన్సిలర్లు,ముఖ్యనాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ కౌన్సిలర్లు మాట్లాడుతూ అధికార పార్టీ పై విమర్శలు చేస్తే సహించేదే లేదని బిఆర్ఎస్ నాయకుల విమర్శలపై ఘాటుగా సమాధానం ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి 36 మంది కౌన్సిలర్లలకు అవకాశం ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిదే అన్నారు.నాలుగు సంవత్సరాలలో కనీసం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సమన్వయం చేయని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.రోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. రోహిత్‌రెడ్డికి తాండూరులో ఇంకా స్థానం లేదు, సింగపూర్‌కే పరిమితం అవ్వాల్సిందేనని విమర్శించారు.గతంలో జీవోలు మాత్రమే వచ్చినవి, పనులు ఏ మాత్రం జరగలేదన్నారు. కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరిగింది,అది జీర్ణించుకోలేని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బయట తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదని హెచ్చరించారు.

మహిళ కౌన్సిలర్ల మనోభావాలు దెబ్బతినే విధంగా సభలో ప్రవర్తించడం బాధాకరమని బి ఆర్ ఎస్ కౌన్సిలర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసిన అధికార పార్టీ మహిళా కౌన్సిలర్లు, గతంలో నాలుగు వార్డులు అభివృద్ధి చెందితే 36 వార్డులు అభివృద్ధి చెందినట్టేనా అని ప్రశ్నించిన కౌన్సిలర్లు.అధికారం కోల్పోయిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మీడియా ముందుకు వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు.అభివృద్ధి, సంక్షేమం అంటే దొరల పాలన మాదిరిగా ఫాం హౌస్ నుంచి కాదు ప్రజాక్షేత్రంలో గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.

జీరో అవినీతితో గ్రామాలలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.సంవత్సర కాలంలో తాండూరులో జీవో అవినీతి, గూట్కా, గంజాయి డ్రాగ్స్ పూర్తిగా బంద్అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ సంస్థ కృషి చేస్తుంది

**హెల్త్ డిపార్ట్మెంట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు భాను ప్రకాష్**



**మోమిన్ పేట జనవరి 26 (జనం సాక్షి)** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకై తమ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వెనకబడి న పాఠశాలలను గుర్తించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి హెల్త్ డిపార్ట్మెంట్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో లచ్చ నాయక్ తాండ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చామని హెల్త్ డిపార్ట్మెంట్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఇన్చార్జి భాను ప్రకాష్ పేర్కొన్నారు ఆదివారం మండలంలోని లచ్చ నాయక్ తాండ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేని పాఠశాలలను గుర్తించి తమ సంస్థ ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు మండలంలోని లచ్చ నాయక్ తండ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తయారు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం మేక వనంపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గౌరీ శంకర్ జగదీష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు





- **ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట**
- **సుల్తాన్ పల్లిలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రారంభించిన శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**శంషాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి. ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె నారాయణ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి శాసనమండలి చీఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అర్హులైన కొంతమంది లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇండ్లు రేషన్ కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం మేరకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం , రైతు భరోసా 500 కే గ్యాస్ సిలిండర్ వంటి అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ప్రభుత్వం రూ . 5 లక్షలు ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంవత్సరంలో ఎకరాకు 12 వేల రూపాయలు ఇస్తుందన్నారు. సుల్తాన్ పల్లి , కెబి దొడ్డి గ్రామాల్లో రైతులకు రైతు భరోసా ప్రొసీడింగ్స్ అందజేశామన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ, కమర్షియల్ గా మారిన భూములను రైతు భరోసా పథకం వర్తించదన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా పథకం వర్తింప చేస్తామన్నారు. గ్రామంలో 305 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నామన్నారు. అర్హతను బట్టి నాలుగు సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంపీడీవో జి. మున్నీ, తహసిల్దార్ కే. రవీందర్ దత్, ఎంఈఓ కె . లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి , మాజీ ఎంపీటీసీ సంగీత సిద్దేశ్వర్, పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్, నాయకులు పాల్గొన్నారు.



### ఎలాంటి షరతులు లేకుండా 5 ఎకరాల లోపు

## రైతులకు రైతు భరోసా ఇవ్వండి

**మాజీ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం..**

**యాచారం జనవరి 26 (జనం సాక్షి) :** మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో జరిగిన ప్రభుత్వ పథకాల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి ని కలిసి పలు పథకాలపై వినతిపత్రం ఇచ్చిన మాజీ ఉప సర్పంచ్, పగడాల శ్రీశైలం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను స్వాగతిస్తున్నామని కానీ రైతు భరోసా పథకంలో మండలం లోని అనేక గ్రామాల్లో 10 శాతం,రాళ్లు వున్నా కారణంగా రైతు భరోసా నుండి తీసివేయడం జరిగింది... దీని వలన పేద రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు..

కావున ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా 5 ఎకరాల లోపు వున్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమి లేని వారికే ఇస్తాం అంటున్నారు, 10 గుంటలు, 20 గుంటలు, ప్రభుత్వ భూములు వున్నా పేద రైతులు చాలా మంది వున్నారు. కావున ఆ పథకం తక్కువ, ప్రభుత్వ భూములు వున్నా వారికీ కూడా ఇవ్వాలని అన్నారు

# సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం





**ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్**

**హయత్ నగర్, జనవరి 26 (జనం సాక్షి)**

హయత్ నగర్ డివిజన్ లోని వసంత్ నగర్ సంక్షేమ సంఘం వారు వారి సొంత నిధులతో నూతనంగా నిర్మించుకున్న కమ్యూనిటీ హాల్ ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులు అందరూ కలిసికట్టుగా ఉంటూ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం ఎంతో హర్షించదగా విషయమని అన్నారు. వారు కాలనీ వాసులకు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల డివిజన్లో మౌలిక వస్తువుల కొరత ఉందని అన్నారు. జిహెచ్ఎంసి లో నిధులు లేనప్పటికీ తన శక్తి మేరకు ప్రయత్నించి వసంత్ నగర్ పరిసర ప్రాంతాల లోని కాలనీలో దాదాపు పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహాయ సహకారాలతో డివిజన్ లోని కొన్ని అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. రాబోవు కాలంలో కూడా వసంత్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, కాలనీ అధ్యక్షులు ఎల్లయ్య, సంక్షేమ సంఘం సభ్యులు అశోక్, చంద్రశేఖర్, ధనుంజయ, శ్రీనివాస్, జంగారెడ్డి, అయ్యప్ప రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కాలనీ వాసులు,పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి జనవరి 26(జనంసాక్షి):**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉండి ఆదుకుంటామని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.తలకొండపల్లి మండలం వెంకట్రావ్ పేట గ్రామానికి పోలె అంజమ్మ ఇటీవల అకాల మరణం పొందారు.విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ ఆదివారం వారి కుటుంబ సభ్యులైన పోలే ఎల్లయ్య, యాదయ్య, రాములు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.తదనంతరం పోలే అంజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాధితులకు మనోధైర్యాన్ని కల్పించి,అధైర్య పడోద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ముస్లింల దర్గాను సందర్శించి,వారి కోరిక మేరకు దర్గా నిర్మాణానికి తన వంతు సహాయంగా 50 సిమెంటు బస్తాలు,రెండు ట్రాక్టర్ల ఇసుక ను అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, గడ్డమీది



తండా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు,మాజీ ఉప సర్పంచ్ సప్పిడి చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ తోట పాండురంగయ్య,ఎండి జాంగిర్, వరికుప్పల ఈదన్న, భీమ్లాల్, పుల్లయ్య, చెన్నయ్య, కృష్ణయ్య, యాదయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఐదులక్షల సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన

**భారతీయ జనతా పార్టీతోనే అబివృద్ధి సాధ్యం.**

**24వ వార్డు కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహు శ్రీలత లక్ష్మీకాంత్.**

**తాండూరు జనవరి 26(జనంసాక్షి) :** ఐదులక్షల నిదులతో సిసిరోడ్డు పనులకు గాను 24వ వార్డు కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహు శ్రీలత లక్ష్మీకాంత్ శంకుస్థాపన చేశారు. ఆదివారం తాండూరు పట్టణం 24వ వార్డు లోని సిసిఐ కాలనీ మాణిక్ రెడ్డి నివాసం ఎదురుగా ఐదులక్షలతో సిసిరోడ్డు పనులకు బిజేపి కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సాహు శ్రీలత లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తాండూర్ మున్సిపాల్కి 20 లక్షలకు పైగా నిధులను మంజురుచేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా నే వార్డు లో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. భారతీయ జనతా పార్టీతోనే అబివృద్ధి సాధ్యమన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజేపీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు బాలప్ప, లావణ్య, నాయకులు భద్రేశ్వర్, రజినీ, బాగెరె గోపాల్, మేడిశెట్టి చంద్రకళ, పూజారి నర్సింలు, నాగారం మల్లేశం ,మధుసూదన్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




### జోగినిపల్లి బి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మొయినాబాద్, (జనం సాక్షి):**

ఎంకపల్లి యందు ఉన్న జోగినపల్లి బీఆర్ విద్యాసంస్థలు యందు 87 వ ఘనతంత్ర దినోత్సవం జేబీర్ అర్చిటెక్చర్ కళాశాల యందు అధ్యాపకులు విద్యార్థుల మధ్య ఘనంగా జరిగింది. ఎన్సిసి విద్యార్థుల పరేడ్తో జెబిఆర్ విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ ప్రొ. ఏఆర్ జె గాయత్రి ఎన్సిసి విద్యార్థుల వందన సమర్పణ మధ్య జెండా ఆవిష్కరణ ఘనంగా జరిపారు. ఈ కార్యక్ర మంలో జేబీర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జేవీసిశర్మ జేబీర్ అర్చిటెక్చర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఏ ఆర్ జి సునీల్ కుమార్ జేబీర్ ఆర్కిటెక్చర్ ఎచోఓడీలు ఫార్మసీ కళాశాల ఎచ్ఓడీలు, జెబీఆర్ఈసి వైస్ ప్రిన్సిపాల్ డా.అరుణ్ మూర్తి డీన్స్ డా.ఎల్ వి రెడ్డి డా.పిఎస్వీ శ్రీనివాస రావు పి వై రమేష్ ఎమ్.శ్రీనివాస రావు ప్రొ. జగ్గరాజు ఏ ఓ శ్రీనివాస రావు ఎచ్ఓడీలు డా.అబ్దుల్ రహీం డా.ఎమ్ ఎల్ ఎమ్ ప్రసాద్ డా.టి ప్రభాకరన్ డా రామిరెడ్డి జ్యోస్థాన ఎన్ సిసి కర్నాల్ గంగారాం డా.గుప్త డా.నిత్య సుబ్బారెడ్డి పిడి జితేందర్ రెడ్డి తదితర అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**4 పథకాలను అధికారికంగా ప్రారంభించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**బొంరాస్ పేట, జనవరి 26 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు నాలుగు పథకాలను ప్రారంభించేందుకు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపిక చేయడంతో ఆదివారం ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా ధనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హాజరై లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు.గ్రామంలో రైతు భరోసా 305, ఇందిరమ్మ ఇల్లు 101, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22, నూతన రేషన్ కార్డులు 46 ప్రొసిడింగ్ కాపీలు రావడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంరెడ్డి, ఎంపీడీవో వెంకన్ గౌడ్,తహశీల్దార్ పద్మావతి, ఎంపీఓ మహేష్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శి బసంత్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, జనవరి 26 (జనంసాక్షి) :** అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు పథకాలు ప్రారంభించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వ పథకాలను అందించాలన్న లక్ష్యంతో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారిని గ్రామ ప్రభుత్వాధికారులచే ఎంపిక చేసి పథకాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలును ప్రజలను సద్వినం చేసుకోవాలని వారు సూచించారు. పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవోయి హిమబిందు, గ్రామ మాజీ సర్పంచ్ రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, పాండు యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత తోరణానికి మరమ్మతులు చేయండి



**మర్పల్లి జనవరి 26 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఏర్పాటుచేసిన స్వాగత తోరణం పాడైపోయింది. నాలుగు సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన స్వాగత తోరణం వర్షానికి తడిసి, ఎండలకు ఎండి పూర్తిగా తుప్పు పట్టి పోయింది. బోర్డుపై ఉన్న పేరు కూడా కనబడటం లేదు. ఇకనైనా దాన్ని కొత్త పెయింట్ వేయించి వాటిపై ఉన్న పేర్లను ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూలో మళ్ళీ రాయించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## అల్కాపూర్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, జనవరి26(జనం సాక్షి) :** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఆల్కాపుర్ రోడ్డు నంబర్ 25లో గల మహాత్మా గాంధీ పార్కులో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కౌన్సిలర్లు ఆలస్యం నవీన్ కుమార్, బిట్లు పద్మారావు, శ్రీకాంత్ స్వామి, సిటిజెన్ కౌన్సిల్ సభ్యులు అందే లక్ష్మణ్, అరీఫ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాలకు పదవులు

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తుర్కయంజాల్ జనవరి 26 (జనం సాక్షి )** అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాలకు ఉన్నత పదవులు వస్తున్నాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డు సాగర్ మెయిన్‌రోడ్డుపై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కౌశిక ఐలయ్య ఆధ్వర్యంలో నెలకొల్పిన అంబేద్కర్, వివేకానంద విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆ ప్రాంగణానికి వివేకానంద చౌరస్తాగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో పేదలకు సంక్షేమ పథకాలకు అందుతున్నాయన్నారు. యూత్ ఐకాన్ వివేకానందుడిని ఆరాధించడం అభినందనీయమన్నారు. అలాగే రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మాసాబ్‌చెరువు కట్టపై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాసాబ్‌చెరువును,



ఇబ్రహీంటపప్నం పెద్ద చెరువును పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రెండు చెరువుల్లో బోటింగ్ సదుపాయం కోసం త్వరలోనే టూరిజం డిపార్ట్‌మెంట్‌ను సంప్రదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి,కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కంబాలపల్లి ధన్‌రాజ్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కొత్త కురుమ శివకుమార్,కుంట గోపాల్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి ప్రేమ్‌కుమార్, బచ్చిగళ్ల రమేష్, వెంకటేశ్ యాదవ్, రాగ్యానాయక్, వేముల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భముగా మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయములో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ రాజు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం మల్కాజిగిరి చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం గౌతమ్ నగర్ భాష్యం స్కూల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మల్కాజిగిరి, జనంసాక్షి**

# వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





- **ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు**
- **వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**తలకొండపల్లి జనవరి26(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని అధికారులు,ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాలు,పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేశారు.తలకొండపల్లి రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జున,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ కేశవరెడ్డి,మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రేణుక చక్రవర్తి,మండల ఎంఆర్సి కార్యాలయంలో మండల విద్యాధికారి చాంప్లా నాయక్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్నేహ,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ కార్యాలయంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ శంకర్,మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం శ్రీదేవి,లు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. చట్టాలపై యువత విద్యార్థులు అవగాహన చేసుకుని నడవాలని భారత రాజ్యాంగాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్,మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి,లలిత జ్యోతయ్య,గోపాల్ నాయక్,మాజీ ఎంపిటిసి హేమ రాజు,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,నాయకులు రవీందర్ యాదవ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతుగంటి కృష్ణ, తలకొండ పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,ఆవాంఛ నరసింహ రెడ్డి,మీసేవ మల్లేష్,తుమ్మ నరసింహ,పోతుగంటి గణేష్,బొల్ల యాదగిరి,జనార్దన్ రెడ్డి, సజ్జు పాష,సురేష్,కొర్ర కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**మర్పల్లి జనవరి 26 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నాలుగు పథకాలను అధికారులు ప్రారంభించారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని పిల్లి గుండ్ల గ్రామంలో మండల అధికారులు మంజూరైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజమల్లయ్య, ఏపీవో అంజిరెడ్డి, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్ గూడా పార్క్‌లో జెండా ఆవిష్కరణ.

**మల్కాజిగిరి,జనవరి26(జనంసాక్షి) :** 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను సఫిల్ గూడ పార్క్ లో లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ వెంకటాచారి జాతీయ పతాకావిష్కరణ చేశారు. లాఫింగ్ క్లబ్ ద్వారా అందరూ ఆరోగ్యం పొందాలని కోరారు.ఈ సందర్భంగా



సెక్రటరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన క్రమం, రాజ్యాంగం ద్వారా మనకు సంక్రమించిన ప్రాథమిక హక్కులు, బాధ్యతలు,మనకున్న స్వేచ్ఛ ల గురించి వివరించారు. రిపబ్లిక్ డే సందర్భంగా సభ్యులకు నిర్వహించిన ఆటల్లో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. సభ్యులు దేశభక్తి గీతాలతో అలరించారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కృష్ణచారి**



**బోడుప్పల్-జనంసాక్షి :** మేడ్చల్ జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా అధ్యక్షులు అన్నోజు కృష్ణచారి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కృష్ణాచారి మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఫలమే స్వాతంత్ర్యమని, సాదించికున్న దేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్ని మతాల,వర్గాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించి స్వేచ్ఛగా బ్రతికే హక్కలను కల్పించిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్‌అని కొనియాడారు.నేడు మనందరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి అంటే రాజ్యంగ పుణ్యమేనని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెడుతున్న పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దేవరకొండ పుల్లయ్యచారి, పడకంటి బ్రహ్మ చారి,మహంకాళి నర్సింహా చారి,చక్రాల బ్రహ్మ చారి,రామడుగు విష్ణుమూర్తి చారి,మంచోజు నరసింహ చారి, పడకంటి నర్సింహ చారి,గొట్టిముక్కల లోకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మౌలాలి డివిజన్ శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ గుణాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు హాజరై జాతీయ ఎగరవేశారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మొహమ్మద్ గౌస్ ఉద్దీన్ శ్రీనివాస్ ఇస్ మై అబ్దుల్ హమీద్ అబ్దుల్ రెహమాన్ లీలావతి పాల్గొన్నారు.

**మల్కాజిగిరి, జనంసాక్షి**

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, జనవరి26(జనం సాక్షి) :** 76 వ.గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. నార్సింగ్ మున్సిపాలిటీ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు



గ్రామ పెద్దలు , యువకులు, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.మణికొండ మున్సిపాలిటీలోని కేపిఆర్ కాలనీలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అల్కాపూర్ రోడ్ నెంబర్ 25 లో మహాత్మా గాంధీ పార్కులో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్రనాథ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మారావు, నవీన్ కుమార్, శ్రీకాంత్ స్వామి నాయకులు అరిఫ్,అందే లక్ష్మణ్ పాల్గొన్నారు. మణికొండ నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడాకారుకులకు బహుమతులు అందచేయడానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఓలంపిక్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి హాజరై క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. హైదర్ షాకోట్ శాంతినగర్ రోడ్ నెంబర్ 3లో డిప్యూటీ మేయర్ పి రాజేందర్రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాల్ మీ ప్రెసిడెంట్ భాస్కర్, సెక్రటరీ అంతరాజులు, మహేందర్ రెడ్డి డబ్ల్యూ భాయ్, ఆల్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




















# ఘనంగా గణతంత్ర వేడుకలు

అల్వాల్ హిల్స్ కాలనీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ వేడుకల్లో కాలనీ సభ్యులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని ప్రదర్శించారు.

కాప్రా ఈసీఐఎల్ నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో ఏ జీ ఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ మంజు భార్గవి, కిషోర్ బాగాడే (ట్రైనర్– కౌన్సిలర్ అండ్ మోటివేషనల్ స్పీకర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తుకు ఉపయోగపడే విషయాలను ఎన్నింటినో తెలిపారు. ఓటమి విజయానికి నాంది అని ఎంతోమంది ప్రముఖులను ఉద్దేశించి విద్యార్థులలో ప్రేరణ కల్పించారు.

కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంపు ను ఆదివారం నిర్వహించారు. ఖైరతాబాద్ మహిళా దక్షత సమితి విద్యా సంస్థలు, సుమన్ బాలికల జూనియర్ కళాశాల, విడి బజాజ్ మహిళా డిగ్రీ కళాశాల, బన్సీలాల్ మలాని నర్సింగ్ కళాశాలల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డా.శ్రీనివాస్ రావు ఐఆర్ఎస్ (రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్), జయ దాగ (డైరెక్టర్, విన్స్‌బయో ప్రొడక్ట్స్ లిమిటెడ్), విజయ్ కుమార్ స్వామి(సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ గూగుల్ మ్యాప్స్), డా.వైఎల్.రవి(ఎంబీబీఎస్) పాల్గొన్నారు.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈకార్యక్రమం లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అయనతోపాటు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , మున్సిపల్ కమీషనర్ రామలింగం, కార్పొరేటర్లు మరియు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ 124 డివిజన్‌లో పల్లు కాలనీలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీజేఆర్ నగర్, గణేష్ నగర్, పీజేఆర్ నగర్ ఫేస్2, ఎన్టీఆర్ నగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద,జయ శంకర్ కాలనీ,జయశంకర్ కాలనీ ఫేస్2,జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీల వద్ద మన ప్రియతమ నాయకులు ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారిచే జాతీయ జెండా ఎగరవేశారు.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 310వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,మందుల సూర్య కిరణ్,ఎక్కిరాల లక్ష్మీ నరసింహ,మహిళా నాయకురాలు లత,గిరి,కామగల బాబు,గరుగుల యాకయ్య,వెన్నెల,ఆటో యూనియన్ నాయకులు,భవన నిర్మాణ సంఘం నాయకులు,మైసగళ్ళ శ్రీకాంత్,యేసు రాజు, కంచి సతీష్, సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు. బోడుప్పల్ 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం యందు నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఖైరతాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. ఆసుపత్రి డైరెక్టర్ నగరి బీరప్ప, వైద్యులతో కలిసి మహనీయుల చిత్ర పటాలకు పూలదండలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతి వీర్, డా.సాయి సతీష్, డా.కృష్ణ రెడ్డి, డా.లక్ష్మి భాస్కర్, డా.రాకేష్, డా.చరణ్ డా.సదశివుడు, స్వర్ణలత, డా.సూచందా, మార్త రమేష్, సత్యగౌడ్, రాజకుమార్, శ్రీనివాసులు వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారా మెడికల్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

76 వ.గణతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెయంసి కమీషనర్ బి. శరత్ చంద్ర జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ లతా ప్రేమ్ గౌడ్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కౌన్సిల్ పదవీ కాలం 5సం,లు పూర్తయినందున కౌన్సిల్ సభ్యులకు ఘనంగా సన్మానించి వీడ్కోల సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేషన్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీలో కమిషనర్ ప్రదీప్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం కౌన్సిల్ సభ్యులకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నార్సింగ్ మున్సిపాలిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. నార్సింగ్ వేసే మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హైదర్షాకోట్ వార్డు ఆఫీస్ దగ్గర జాతీయ జెండాను డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. తదుపరి శాంతి నగర్ ఫేజ్ 1,2,3,4, మాధవి నగర్, న్యూ మాధవి నగర్, మారుతీ నగర్, ఇంద్ర నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీ లలో పలు చోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి , చంద్ర శేఖర్ నాయకులు రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి,యాది రెడ్డి, లక్ష్మా రెడ్డి, దశరథ్, కుమార్ యాదవ్, రాజేష్ బాబు, శివ, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, భాస్కర్, సురేష్, ప్రవీణ్, అర్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.












జనంసాక్షి



















జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

తుర్కయంజాల్ : మున్సిపాలిటీ పరిధిలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిపారు. పలు చోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జెండాను ఎగరవేశారు. తొర్రూర్ లోని సహకార బ్యాంకులో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్ ఎస్ ఆర్ నగర్‌కాలనీ విజయదుర్గ పొదుపు సంఘం భవనం దగ్గర కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సాయి టౌన్ షిప్ ఫేజ్-1లో కౌన్సిలర్ రేవల్లె హరితయాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాస్ భద్రయ్య, ఆదిమూలం వెంకటాచారి, కుంట పార్వతమ్మ, మాధవి, అంజమ్మ,వట్నాల ధనుంజయగౌడ్, పండాల కుమార్ గౌడ్,రాజుచారి, కుంట యాదగిరిరెడ్డి, శ్యామల సురేష్, నరసింహ, నందీశ్వర్, రాజు గౌడ్, వెంకటేష్, శ్రీశైలం, మల్లారెడ్డి, సాయి హోమ్స్ ఫేజ్-1 అధ్యక్షుడు ఎన్.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షు లు దానయ్య, కొండల్, కోశాధికారి కె.నవీన్‌కుమార్, సుదర్శన్‌గౌడ్, ఎన్.సత్యనారాయణరెడ్డి, శశికాంత్‌రెడ్డి, ఎస్.సత్యనారాయణరెడ్డి, కె.యాదిరెడ్డి, మల్లేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ విద్యార్థులు తమ తల్లిదండ్రులు మంచి భవిష్యత్తు కోసం ఆలోచిస్తే విద్యను నేర్పిన గురువులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయడం ఎంతో అభినందనీయమని అలాంటి వారిని ఎన్నటికి మరచిపోకుండా జ్ఞాపకంగా ఉండాలని జనగాం ఎమ్మెల్యే విద్యాజ్యోతి కరస్పాం డెంట్ వల్లా రాజేశ్వర్రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శ్రీరామ్ రెడ్డి, అలుమినిమిట్ కోఆర్డినేటర్ ఎం.రాజేంద్రప్రసాద్, కళాశాల డీన్ ఇన్చార్జి ప్రిన్సివల్ డాక్టర్ ఏ.పద్మజ, ప్రొఫెసర్ జాఫరుల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోనే రెడ్‌మెట్‌లోని ప్రెస్ క్లబ్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగాయి. అధ్యక్షులు జార్జి విల్సన్, ప్రధాన కార్యదర్శి బాలాజీ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న మన ప్రెస్ క్లబ్ బిల్డింగ్ నిర్మాణం విషయం, తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

శామీర్‌పేట దివ్యజ్యోతి హైస్కూల్లో 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. చిన్నారులు జోరుగా హుషారుగా చిందులు వేసి అలరించారు. శభాష్ అనిపించేలా ఎన్సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించారు. దివ్య జ్యోతి హైస్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయు లు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బాటసింగారంలోని మార్కెట్ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.

శామీర్‌పేట మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ పన్నాల వాణి వీరారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని బుద్ధా నగర్ లోని రోడ్ నం 1 లో గల భాష్యం ఉన్నత పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. స్వర్ణకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు.

అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్‌లో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సమితి చైర్మన్ నర్ల సురేష్ జాతీయ జెండా ఆవిష్కరించి, పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శోభన్, పరమేష్, జావీద్, రాజు, మధుసూదన్, మహేష్, శ్రీదేవి, వర్ష, శ్రీనివాస్, అరుణ్, రమేష్, సతీష్, వెంకటేష్, బసిరుద్దీన్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని, పౌరుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఐఐటి సీఎం మండల అధ్యక్షుడు శివ, సీనియర్ నాయకులు డాక్టర్ శౌరిలు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు మోహన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శంకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సతీష్, మంచర్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెట్రో రైల్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెట్రో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.











గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చిలుక మధుసూదన్ రెడ్డి